E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 19-07-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



వృద్ధ ఖైదీల విడుదలకు ఉమ్మడి విధానం ఉండాలి » 3లో

## పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు



- ఏపీ సీఎం చంద్రబాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- రోజుకు 3 టీఎంసీలు తీసుకునే ఆ ప్రాజెక్టు విషయంలో ఉదారత చూపండి
- పాలమూరు ప్రాజెక్టులు అడ్డుకోకుండా పూర్తి చేసేందుకు సహకరించండి
- మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనివ్వండి.. మీ మేలు మరిచిపోం
- మేం విజ్ఞప్తులు చేస్తాం.. వినకుంటే ఎలా పోరాడాలో తెలుసు
- నేను రెండున్నరేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయిస్తా
- నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

ఈకబురు,నాగర్‌కర్నూల్: 'ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నా.. పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసుకునేందుకు సహకరించండి. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవడం న్యాయమా? ఒకనాడు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నామని మీరు చెప్పారు. మీరు బాధ్యతగా ఉండి, మమ్మల్ని బతకనివ్వండి. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనివ్వండి. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 4 టీఎంసీల నీరు తీసుకునేది..ఇప్పుడు 9.5 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు ప్రాజెక్టులు పెట్టుకున్నరు. రోజుకు 3 టీఎంసీలు తీసుకునే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత చూపండి.రెండు తెలుగు రాష్ట్రాలను, తెలుగువారిని సమానంగా అభివృద్ధి చేయాలన్న మీ ఆలోచన నిజమైతే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేయండి. పాలమూరు ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు సహకరించండి. పాలమూరు బిడ్డలం మీ మేలు మర్చిపోం. మేం విజ్ఞప్తులు చేస్తాం. వినకపోతే ఎలా పోరాటం చేయాలో పాలమూరు బిడ్డలకు తెలుసు. పాలమూరు ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తిచేసేలా నేను బాధ్యత తీసుకుంటా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో రూ.200 కోట్లతో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఇక్కడి మదన గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు.

తరువాయి 2లో

## కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలే ముఖ్యం



ఈ-కబురు,మోతిహారీ (బిహార్): పేదలు, సామాజికంగా అణగారిన వర్గాల పేరిట రాజకీయాలు చేసే కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలనే తప్ప ఇతర నేతలను పట్టించుకోని అహంకారమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో యూపీఏ కాలం నాటి ప్రతీకార రాజకీయాలకు తాము ముగింపు పలికామన్నారు.

తరువాయి 2లో

## బెంగాల్‌లో ప్రజలకు భద్రత లేదు..



పశ్చిమ బెంగాల్‌లో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, అత్యాచారాలకు పాల్పడుతున్న దుర్మార్గులను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కాపాడుతోందని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు పశ్చిమ బెంగాల్‌లో పర్యటించిన ఆయన.. ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాల్లో మొత్తం రూ.5,400 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాపూర్‌లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

తరువాయి 2లో

## హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం..


- పొంగిపొర్లిన వాగులు.. నాలాలు
- రాజధానిలో స్తంభించిన ట్రాఫిక్
- అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెం.మీ.
- సికింద్రాబాద్ పికెట్‌లో 11.5 సెం.మీ.
- గోడ కూలి మహిళ దుర్మరణం



ఈ కబురు:హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొట్టాయి. ప్రధానంగా మధ్య తెలంగాణ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. ప్రధానంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఈ ఏడాదిలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెంటీమీటర్లు కురిసింది. సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లిలోని పికెట్ ప్రాంతంలో 11.5 సెం.మీ నమోదైంది. ఇంకా మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, జనగామ, పెద్దపల్లి, మెదక్, యాదాద్రి, సిద్దిపేట, నిర్మల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.

తరువాయి 2లో

నాన్న అది అర్థం చేసుకోలేక పోయారు: » 5లో అనసూయ



అందుబాటులో- కి ITR-2 ఆన్‌లైన్ యుటిలిటీ » 4లో



## కేంద్రం చొరవతోనే జల వివాదాలపై కమిటీ



తెలంగాణ హక్కుల విషయంలో భాజపా వెనకడుగు వేయదు
తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటుంది
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి భరోసా

తరువాయి 2లో

జాతీయ భద్రత దృష్ట్యా భారత వాహనాలపై పన్నులు: అమెరికా »3లో



కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం »3లో



## హెచ్‌సీఏ కార్యాలయంలో సీఐడీ సోదాలు

- జగన్‌మోహన్‌రావును ఉప్పల్ తీసుకెళ్లిన సీఐడీ అధికారులు
- హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఆయన హయాంలో చేసిన ఖర్చుపై ఆరా
- టెండర్లు లేకుండానే పనులు అప్పగించడంపై ఈడీ దృష్టి
- క్విడ్‌ప్రో కో కోణంలో విచారణ



ఈ కబురు:హైదరాబాద్: నిధుల దుర్వినియోగం కేసులో సీఐడీ అధికారులు శుక్రవారం ఉప్పల్‌లోని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యాలయంలో సోదాలు జరిపారు. ఈ కేసులో అరెస్టై.. సీఐడీ కస్టడీలో ఉన్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును కూడా వెంట తీసుకువచ్చి, తనిఖీలను కొనసాగించారు. ఈ సందర్భంగా పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో వీవీఐపీ బాక్స్‌కు తాళం వేసిన వైనానికి సంబంధించి జగన్‌మోహన్‌రావును అక్కడికి తీసుకువెళ్లి.. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఆ తర్వాత జగన్‌ను గౌలిపురలోని శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌కు తీసుకుని వెళ్లారు. ఫోర్జరీ పత్రాల తయారీ తదితర అంశాలపై జగన్, ఇతర నిందితులను సీఐడీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇచ్చిన మరో ఫిర్యాదు ఆధారంగా ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టులను పరిశీలిస్తున్నారు. బీసీసీఐ నుంచి క్రికెట్ అభివృద్ధి కోసం అందిన నిధులను జగన్ బృందం తమ వారికి కాంట్రాక్టులు అప్పజెప్పి, అందినకాడికి దోచుకుందంటూ రాత పూర్వకంగా ఫిర్యాదు వచ్చిన క్రమంలో.. ఆ విషయాన్ని రికార్డుల పరంగా విశ్లేషిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల కంపెనీకి ఇచ్చిన ఐపీఎల్ టికెట్ల కాంట్రాక్టులో నిబంధనలు పాటించారా? అంశాలపై దృష్టిసారించారు.

తరువాయి 2లో

సినీనటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత » 5లో



ఓ వైపు వర్క్‌లోడ్.. మరోవైపు మాంచెస్టర్ టెస్ట్! » 6లో



## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి మసూద్ అజార్..?



ఈ కబురు:పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతోపాటు.. మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి.

తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి

## పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు




ఈకబురు,నాగర్‌కర్నూల్: 'ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నా.. పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసుకునేందుకు సహకరించండి. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవడం న్యాయమా? ఒకనాడు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నామని మీరు చెప్పారు. మీరు బాధ్యతగా ఉండి, మమ్మల్ని బతకనివ్వండి. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనివ్వండి. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 4 టీఎంసీల నీరు తీసుకునేది..ఇప్పుడు 9.5 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు ప్రాజెక్టులు పెట్టుకున్నరు. రోజుకు 3 టీఎంసీలు తీసుకునే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత చూపండి రెండు తెలుగు రాష్ట్రాలను, తెలుగువారిని సమానంగా అభివృద్ధి చేయాలన్న మీ ఆలోచన నిజమైతే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేయండి. పాలమూరు ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు సహకరించండి. పాలమూరు బిడ్డలం మీ మేలు మర్చిపోం. మేం విజ్ఞప్తులు చేస్తాం. వినకపోతే ఎలా పోరాటం చేయాలో పాలమూరు బిడ్డలకు తెలుసు. పాలమూరు ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తిచేసేలా నేను బాధ్యత తీసుకుంటా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో రూ.200 కోట్లతో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఇక్కడి మదనగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు.

**మేం అన్నం పెడితే.. నువ్ సున్నం పెట్టావు..**

'పాలమూరు నుంచి 2009లో ఎంపీగా గెలిచిన కేసీఆర్ ఈ ప్రాంతానికి చేసింది, ఇచ్చింది ఏంటో చెప్పాలి. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరుకు వలస వస్తే ఇక్కడి బిడ్డలు భుజాలపై పెట్టుకున్నారు. పదేళ్ల కాలం పాటు సీఎంగా ఉన్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? ఉమ్మడి రాష్ట్రంలో కన్నా కేసీఆర్ పాలనలోనే పాలమూరుకు అన్యాయం జరిగింది. పాలమూరు బిడ్డలు అన్నం పెడితే, కేసీఆర్ వారికి సున్నం పెట్టారు. పాలమూరు బిడ్డ సీఎం అయితే కేసీఆర్‌కు దు:ఖం వస్తోంది.

2034 వరకు ఇంకో పదేళ్ల పాటు పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాలమూరు, కల్వకుర్తి, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా. డిసెంబర్ 9 కల్లా అన్ని ప్రాజెక్టుల భూసేకరణ పూర్తిచేసి, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లిస్తాం. ఆయన అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్షంలో కూర్చుని మేము చేస్తున్న పనులు చూడాలి..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**రెండున్నరేళ్లలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు**

'కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు ఖర్చు చేశాడు. ఒకే ఒక్క ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు పెట్టిన పరిస్థితి ఎక్కడా లేదు. ఎవరైనా గుడిసె కట్టుకున్నా పదేళ్లు ఉంటది. కానీ కాళేశ్వరం 2019లో కడితే 2023లో కూలింది. మూడేళ్లకే ప్రాజెక్టు కూలుతుందా? బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయలేదు. తన ఇంటినిండా మాత్రం కొలువులు నింపుకున్నాడు. మా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రెండున్నరేళ్ల కాలంలో మొత్తం లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేలా చూసే క్రమంలో నోటిఫికేషన్ల జారీ ఆలస్యం అవుతోంది. ఆరు నెలలు ఆలస్యమైనా వారికి న్యాయం జరుగుతుంది. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు దేశానికే తలమానికంగా నిలువబోతున్నాయి..' అని సీఎం చెప్పారు.

మా పాలనలో మహిళలకు అందలం

'కేసీఆర్ పాలనలో 2018 వరకు ఒక్క మహిళా మంత్రి కూడా లేరు. ఇలాంటి పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు. ఆడవాళ్లు వంటింటికే పరిమితం కావాలన్న దుర్మార్గమైన ఆలోచన బీఆర్ఎస్‌ది. మా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరుల్ని చేసేలా పనిచేస్తోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో బడిపంతుళ్ల హాజరు లెక్కలు చూసే అధికారం అక్కలకే ఇచ్చాం. పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని పేదల విద్య, ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతేనని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. 2011లో వైఎస్సార్ మహిళలకు వడ్డీలేని రుణాలను అందించారని, బీఆర్ఎస్ పాలనలో ఈ రుణాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తమ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతోందని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఒక్క మోటారు ఆన్‌చేసి కేసీఆర్ ఎన్నికల డ్రామా ఆడారని మండిపడ్డారు. కాగా స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.344కోట్లను సీఎం ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పరణికారెడ్డి, మేఘారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలే ముఖ్యం



ఈకబురు,మోతిహారీ (బిహార్): పేదలు, సామాజికంగా అణగారిన వర్గాల పేరిట రాజకీయాలు చేసే కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలనే తప్ప ఇతర నేతలను పట్టించుకోని అహంకారమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో యూపీఏ కాలం నాటి ప్రతీకార రాజకీయాలకు తాము ముగింపు పలికామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి విరివిగా నిధులు కేటాయించడంతో మునుపెన్నడూ లేనంతగా ప్రగతిపథంలో ముందుకు పోతోందన్నారు. ఈ ఏడాది చివరలో ఎన్నికలు జరగనున్న బిహార్‌లో శుక్రవారం పర్యటించిన ప్రధాని రూ.7,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు చంపారణ్ జిల్లాలోని మోతిహారీలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉద్యోగాల పేరుతో పేదల భూములు లాక్కొన్న ఆర్జేడీ సంకెళ్లను రాష్ట్ర ప్రజలు తెంచుకున్నారని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్.. ఫిర్ ఏక్‌బార్ ఎన్డీయే సర్కార్' అనే కొత్త నినాదాన్ని ఇచ్చి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీల పాలనలో బిహార్ పేదలు పక్కాగృహాలకు నోచుకోలేదని, ఉన్న ఇళ్లకు వెల్ల వేసుకోవాలన్నా డబ్బుల కోసం కిడ్నాపులకు పాల్పడే దోపిడీ ముఠాల దృష్టిలో పడతామని భయపడేవారన్నారు. గత 11 ఏళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద బిహార్‌లో 50 లక్షల ఇళ్లు కట్టినట్లు తెలిపారు. తూర్పు భారతం అభివృద్ధి చెందాలంటే 'వికసిత్ బిహార్' సాధించడం చాలా కీలకమని మోదీ అన్నారు.

బెంగాల్‌లో టీఎంసీ 'గూండా ట్యాక్స్'

దుర్గాపూర్ (పశ్చిమబెంగాల్): బుజ్జగింపు రాజకీయాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం అన్ని హద్దులను దాటేసినట్లు ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ప్రోత్సహించి బెంగాల్ ఆత్మగౌరవాన్ని, దేశ భద్రతను పణంగా పెడుతున్నారని విమర్శించారు. బెంగాల్‌లో పెట్టుబడులను టీఎంసీ 'గూండా ట్యాక్స్' అడ్డుకుంటోందని అన్నారు. శుక్రవారం రాష్ట్ర పర్యటనలో రూ.5,400 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక పట్టణం దుర్గాపూర్ సభలో మాట్లాడుతూ.. ముర్షిదాబాద్ లాంటి దాడులు జరిగేచోట, పోలీసులు పక్షపాత వైఖరి చూపేచోట పెట్టుబడిదారులు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో భాజపాకు ఒక్క అవకాశమిస్తే పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు.

## బెంగాల్‌లో ప్రజలకు భద్రత లేదు..



ఈ కబురు: పశ్చిమ బెంగాల్‌లో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, అత్యాచారాలకు పాల్పడుతున్న దుర్మార్గులను తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కాపాడుతోందని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు పశ్చిమ బెంగాల్‌లో పర్యటించిన ఆయన.. ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాల్లో మొత్తం రూ.5,400 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాపూర్‌లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.'ఒక యువ డాక్టర్‌పై ఎంత అఘాయిత్యం జరిగిందో అందరూ చూశారు. ఈ కేసులో నిందితుడిని కాపాడేందుకు టీఎంసీ ప్రభుత్వం కలగజేసుకుంది. ఆ ఘోరాన్ని దేశం మర్చిపోకముందే మరో కాలేజీలో మరో యువతిపై అఘాయిత్యం జరిగింది. ఆ కేసులో కూడా నిందితుడికి టీఎంసీతో సంబంధాలున్నాయి' అని మోడీ అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను నిలబెట్టడంలో, ప్రజలకు భద్రత కల్పించడంలో టీఎంసీ సర్కారు పూర్తిగా విఫలమైందని ప్రధాని ఆరోపించారు.'ముర్షిదాబాద్ వంటి నిరసనలు జరిగినప్పుడు పోలీసులు గుడ్డిగా ముందుకెళ్లి, సొంతంగా ప్రజలపై చర్యలు తీసుకుంటారు. అసలు ఈ రాష్ట్రంలో న్యాయమనేది మచ్చుకు కూడా లేకుండా పోయింది. ప్రజల ప్రాణాలను కూడా ప్రభుత్వం కాపాడలేకపోతోంది' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో బెంగాల్‌లో బిజినెస్‌లు పెట్టాలనుకునే వారి నుంచి టీఎంసీ సర్కారు మామూళ్లు వసూలు చేస్తోందని మోడీ ఆరోపించారు. 'బెంగాల్‌లో వ్యాపారాలు పెట్టాలనుకునే వాళ్లను టీఎంసీ గూండాలు బెదిరిస్తున్నారు. ఈ 'గూండా ట్యాక్స్' కట్టకపోతే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా వారిని అడ్డుకుంటున్నారు' అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి జరగడం టీఎంసీకి ఇష్టం లేదని మండిపడ్డారు.ఈ సందర్భంగా పురూలియా, బంకురాల్లో రూ.1950 కోట్లతో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిడ్ (బీపీసీఎల్) ఏర్పాటు చేస్తున్న సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుకు మోడీ శంకుస్థాపన చేశారు. అదే విధంగా దుర్గాపూర్‌హల్దియా నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ వ్యవస్థలో రూ.1190 కోట్లతో నిర్మించిన 132 కిలోమీటర్ల పొడవైన దుర్గాపూర్‌కోల్‌కతా సెక్షన్‌ను జాతికి అంకితం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి మసూద్ అజార్..?



ఈ కబురు:పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ కదలికలను ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. అతడి అడ్డా అయిన బహవల్పూర్ నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని గిల్గిత్ బల్టిస్థాన్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ల కిందటే స్కర్దూలోని సద్‌పర రోడ్ ప్రాంతంలో అతడిని గుర్తించారు. ఆ ప్రదేశంలో రెండు మసీదులతోపాటు.. మదర్సాలు, చాలా ప్రైవేటు, ప్రభుత్వ అతిథి గృహాలున్నాయి.

బాహ్య ప్రపంచం నుంచి దూరంగా ఉండాలంటే.. జైషే చీఫ్‌నకు పీవోకేకు మించిన ప్రదేశం లేదు. సహజసిద్ధమైన పార్కులు, సరస్సులతో ప్రశాంతంగా ఉంటుంది. ఇటీవల పాక్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ మసూద్ అఫ్గానిస్థాన్‌లో ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే అతడిని భారత్‌కు అప్పగించేందుకు పాక్ సిద్ధంగా ఉందన్నారు. అల్‌జజీరా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జైషే మహమ్మద్ సంస్థ నేత మసూద్ అజార్ తమ దేశంలో లేడని, ఒక వేళ ఉన్నట్లు భారత్ కచ్చితమైన సాక్ష్యాలు సమర్పిస్తే అతణ్ని అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. లష్కరే తయ్యిబా అధిపతి హాఫీజ్ సయీద్, జైషే మహమ్మద్ (జేఎం) చీఫ్ మసూద్ అజార్‌లను భారత్‌కు అప్పగించడం గురించి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ.. "హాఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతను కస్టడీలోనే ఉన్నాడు. మసూద్ అజార్ ఎక్కడున్నాడో మాకు తెలియదు. అఫ్గానిస్థాన్‌లో ఉన్నాడేమో. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే అతడిని అప్పగించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు" అని భుట్టో పేర్కొన్నారు.

జైషే సంస్థ ఆన్‌లైన్ ఖాతాలు ఇంటెలిజెన్స్ వర్గాలను తప్పుదోవ పట్టించేలా పలు పోస్టులు చేస్తున్నాయి. ఈ క్రమంలో పాత ఆడియోక్లిప్‌ను రీసైకిల్ చేసి ఆన్‌లైన్‌లో పబ్లిష్ చేయడం వంటి వాటికి పాల్పడుతున్నాయి. అయినా నిఘా వర్గాలు మాత్రం జాగ్రత్తగా అతడి కదలికలపై దృష్టి సారించాయి. భారత్‌లో పలు ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం ఉంది. 2016లో పఠాన్ కోట్ ఎయిర్ బేస్, 2019 పుల్వామా దాడికి జైషే పాల్పడింది.

మొదటి పేజీ తరువాయి

## హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం..



ఈ కబురు:హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొట్టాయి. ప్రధానంగా మధ్య తెలంగాణ జిల్లాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కురుస్తూనే ఉంది. ప్రధానంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఈ ఏడాదిలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో 12.9 సెంటీమీటర్లు కురిసింది. సికింద్రాబాద్ పరిధి మారేడుపల్లిలోని పికెట్ ప్రాంతంలో 11.5 సెం.మీ నమోదైంది. ఇంకా మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, జనగామ, పెద్దపల్లి, మెదక్, యాదాద్రి, సిద్దిపేట, నిర్మల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వాగులు, వంకలు, నాలాలు ఉప్పొంగాయి. ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కురిసిన వర్షానికి జనం విలవిల్లాడారు. సాయంత్రం కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు రోడ్లపైనే నిలిచిపోయారు. పాఠశాలల వాహనాలు రోడ్లపైకి రావడంతో కూకట్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ ప్రధాన రహదారి, ఉప్పల్ నుంచి బేగంపేట, రామంతాపూర్ నుంచి చాదర్‌ఘాట్, ఎల్బీనగర్ మార్గాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ప్రధాన రహదారులు వాగుల్లా మారాయి. పెద్దఎత్తున జనం మెట్రో రైల్లో ప్రయాణించారు. నాలాలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైడ్రా సిబ్బంది బాధితులను పడవల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదిభట్ల ఠాణా పరిధిలోని నాదర్‌గుల్‌లో గోడ కూలి నల్గొండ జిల్లా నాయకులతండాకు చెందిన లక్ష్మి(35) మృతిచెందారు.

నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం నుంచి మంగళవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఈదురు గాలులు కూడా వీస్తాయని పేర్కొంది. దక్షిణ కోస్తా.., దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.

19, 20 తేదీలు: సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్.

20, 21 తేదీలు: పై జిల్లాలతో పాటు ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, వనపర్తి, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, జయశంకర్ జిల్లాల్లో వానలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీసు, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హెచ్‌సీఏ కార్యాలయంలో సీఐడీ సోదాలు

ఈ కబురు:హైదరాబాద్: నిధుల దుర్వినియోగం కేసులో సీఐడీ అధికారులు శుక్రవారం ఉప్పల్‌లోని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యాలయంలో సోదాలు జరిపారు. ఈ కేసులో అరెస్టై.. సీఐడీ కస్టడీలో ఉన్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును కూడా వెంట తీసుకువచ్చి, తనిఖీలను కొనసాగించారు. ఈ సందర్భంగా పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో వీవీఐపీ బాక్స్‌కు తాళం వేసిన వైనానికి సంబంధించి జగన్‌మోహన్‌రావును అక్కడికి తీసుకువెళ్లి.. సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. ఆ తర్వాత జగన్‌ను గౌలిపురలోని శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌కు తీసుకుని వెళ్లారు. ఫోర్జరీ పత్రాల తయారీ తదితర అంశాలపై జగన్, ఇతర నిందితులను సీఐడీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇచ్చిన మరో ఫిర్యాదు ఆధారంగా ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టులను పరిశీలిస్తున్నారు. బీసీసీఐ నుంచి క్రికెట్ అభివృద్ధి కోసం అందిన నిధులను జగన్ బృందం తమ వారికి కాంట్రాక్టులు అప్పజెప్పి, అందినకాడికి దోచుకుందంటూ రాత పూర్వకంగా ఫిర్యాదు వచ్చిన క్రమంలో.. ఆ విషయాన్ని రికార్డుల పరంగా విశ్లేషిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల కంపెనీకి ఇచ్చిన ఐపీఎల్ టికెట్ల కాంట్రాక్టులో నిబంధనలు పాటించారా? అనేఅంశాన్ని పరిశీలిస్తున్నారు. అదే సమయంలో జగన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు అయినప్పటి నుంచి జరిగిన ఆర్థిక లావాదేవీలను తనిఖీ చేస్తున్నారు. టెండర్లు ఇవ్వకుండానే పనులు అప్పగించడం, డెలివరీ కాకుండానే బిల్లుల చెల్లింపునకు సంబంధించిన అంశాలపై దృష్టిసారించారు.

క్విడ్‌ప్రో కో కోణంలో ఈడీ విచారణ

సీఐడీతో సమాంతరంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో జగన్ బృందం 'క్విడ్‌ప్రో కో'కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. టెండర్లు లేకుండానే కాంట్రాక్టులను అప్పగించడం, క్రికెట్ బాల్స్ డెలివరీ కాకుండానే.. రూ.1.03 కోట్లను చెల్లించడం.. ఫుడ్ ,హోటల్ కాంట్రాక్టులు, సుందరీకరణ పనులు, పబ్లిసిటీ, టికెట్ల అమ్మకాలపై ఈడీ అధికారులు దృష్టిసారించారు. నిబంధనలను బేఖాతరు చేసి.. కాంట్రాక్టులను ఇవ్వడం ద్వారా జగన్‌కు భారీగానే ప్రతిఫలం ముట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో జగన్ కుటుంబ సభ్యులు, సన్నిహితుల బ్యాంకు లావాదేవీలను ఈడీ అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలోనూ అజారుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హెచ్‌సీఏ కార్యదర్శి సురేందర్ అగర్వాల్ క్రికెట్ బాల్స్, జిమ్ సామగ్రి, స్టేడియం కుర్చీల విషయంలో కొన్ని కంపెనీలకు లబ్ధి చేకూర్చి.. ఆయా కంపెనీల ద్వారా ఆయన భార్య, కుమారుడి ఖాతాల్లోకి డబ్బు తెప్పించుకున్న విషయాన్ని ఇప్పటికే ఈడీ గుర్తించింది. దాదాపు రూ.90లక్షల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.



## కేంద్రం చొరవతోనే జల వివాదాలపై కమిటీ

ఈ కబురు:హైదరాబాద్: కేంద్రం చొరవ తీసుకోవడం వల్లే ఏపీ తలపెట్టిన బనకచర్లతో పాటు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో ఒక కమిటీ వేసుకొనే విషయమై ఏకాభిప్రాయం వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ హక్కుల విషయంలో భాజపా ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేయదని, అదే సమయంలో తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేశారు. "కేంద్రం నిర్వహించిన సమావేశంపై భారత రాష్ట్ర సమితి నాయకులు అనేక రకాల విమర్శలు చేస్తున్నారు. సమావేశం ఎలా పెడతారని అంటున్నారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాయడం వల్లే కేంద్రం చొరవ చూపింది. నేను స్వయంగా వెళ్లి ప్రధానిని, జలశక్తి మంత్రిని కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరా. ఈ క్రమంలో ఇద్దరు సీఎంలను కేంద్రం ఆహ్వానించి సమావేశం ఏర్పాటు చేసింది. జల వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు, అధికారులతో ఒక కమిటీని వేసుకోవాలనే విషయమై సమావేశంలో ఏకాభిప్రాయం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ రకంగా సహకారం అందించింది తప్పితే తెలంగాణకో, ఆంధ్రాకో అనుకూలంగా తీర్పునివ్వడానికి సీఎంలను పిలవలేదు.

అబద్ధాలు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

రేవంత్‌రెడ్డి ఉదయం లేస్తే కిషన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఏం చేశారు.. మోదీ ఏం ఇచ్చారు... కిషన్‌రెడ్డి కేసీఆర్‌ను రక్షిస్తున్నారు.. అంటూ అబద్ధాలు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వద్ద గోదావరి జలాల వినియోగంపై కార్యాచరణ ప్రణాళిక ఉందా? యూరియా కొరత అన్ని దేశాల్లో ఉంది. మనకు కేంద్రం సరిపడా సరఫరా చేస్తోంది. కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిది. రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలతో బీసీలను మోసం చేస్తోంది. బీసీ రిజర్వేషన్లు పూర్తిగా వారికే ఇవ్వాలి. అందులో ముస్లింలకు చోటు కల్పిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుంది. బీసీ సంఘాల నేతలు ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం కాజీపేటలో నిర్మిస్తున్న రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో వచ్చే సంవత్సరం ఉత్పత్తి ప్రారంభమవుతుంది. దశలవారీగా రైలు ఇంజిన్లు, రైలు కోచ్‌లు, వ్యాగన్లు ఉత్పత్తి అవుతాయి. ఈ పరిశ్రమకు రూ.521 కోట్లు మంజూరయ్యాయి. సమీక్షించేందుకు శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కాజీపేటకు వెళుతున్నా. భారత రాష్ట్ర సమితి వాళ్లు ఇది రైళ్లను కడిగే పరిశ్రమ అని ఎగతాళి చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూసేకరణ చేసివ్వాలని నేను అప్పట్లో కేసీఆర్‌కు 20 ఉత్తరాలు రాశా... అయినా పట్టించుకోలేదు. ఎంఎంటీఎస్ రెండో దశ యాదగిరిగుట్ట వరకు వేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఎంవోయూ కుదిరింది. కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను జనవరిలో ప్రారంభిస్తాం. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందని ప్రశ్నించే వారికి మోదీ అభివృద్ధి చేసిన 42 రైల్వే స్టేషన్లే సమాధానం చెబుతాయి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# దంచి కొట్టిన వర్షం...



టీ హబ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ



నాలెడ్జ్ సిటీ లో కిలోమీటర్ మేర నిలిచిపోయిన ట్రాఫిక్



నాలెడ్జ్ సిటీ లో కిలోమీటర్ మేర నిలిచిపోయిన ట్రాఫిక్



బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ కింద వరద నీటిలో మునిగిపోయిన కార్లు



ప్రిస్టిన్ మాల్ ఎదురుగా నదిని తలపిస్తున్న రహదారి



రాయదుర్గం మెట్రో స్టేషన్ లో కిక్కిరిసిన ప్రయాణికులు



జూబ్లీ గార్డెన్ కాలనీలో వరద నీటిలో మునిగిన వాహనాలు

## హైటెక్ సిటీ రహదారులు జలమయం
## ఐటీ కారిడార్ లో స్థంబించిన ట్రాఫిక్

ఈకబురు, శేరిలింగంపల్లి : నగరంలో శుక్రవారం వర్షం దంచి కొట్టింది. ఈ వర్షాకాలంలో వానలు లేక ప్రజలంతా వర్షం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తుండగా, శుక్రవారం కుండపోత వాన నగరాన్ని ముంచెత్తింది. ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలో జోరు వాన కురిసింది. శుక్రవారం సాయంత్రం సమయంలో కురిసిన కుండపోత వానకు ఐటీ కారిడార్ స్తంభించిపోయింది. హైటెక్ సిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాధారణంగానే సాయంత్రం వేళల్లో ఐటీ కారిడార్ ప్రాంతాలు ట్రాఫిక్ వలయంలో ఇబ్బందులు పడుతుండగా, శుక్రవారం కార్యాలయాలు వదిలి పెట్టే సమయంలో కురిసిన జోరువానతో వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. వరదనీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఐటీకారిడార్ పరిధిలోని పలు రహదారులు వరద నీరు నిలిచిపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారాయి. గచ్చిబౌలి బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ కింద భారీ ఎత్తున వరద నీరు నిలిచిపోవడంతో ఈ రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. ఏకంగా నాలుగు ఫీట్ల మేర నీరు నిలిచిపోవడంతో పలు కార్లు వరద నీటిలో మునిగిపోయాయి. దీంతోపాటు రాయదుర్గం మెట్రో స్టేషన్ కింద రహదారి నదిని తలపించింది. హఫీజ్ పెట్ ఫ్లైఓవర్ సమీపంలో భారీ ఎత్తున నీరు నిలిచిపోయి ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారడంతో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది రంగంలోకి దిగి భారీ మోటార్లతో నీటిని తోడారు. బొటానికల్ గార్డెన్ రహదారిపై భారీ ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్ కాలనీలో రహదారులు మీటమునగడంతో ఇళ్లలో ఉన్నవారు బయటకు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పలు కార్లు, ద్విచక్ర వాహనాలు నీటిలో మునిగిపోయాయి. రాయదుర్గంలో లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. గచ్చిబౌలి, కొండాపూర్, హఫీజ్ పెట్, నల్లగండ్ల ఫ్లైఓవర్ లపై వాహనాలు నిలిచిపోయాయి. సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తగ్గినా ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. బయోడైవర్సిటీ రహదారి, నాలెడ్జి సిటీ టీ హబ్ జంక్షన్, మైండ్ స్పేస్ చౌరస్తా, రాయదుర్గం చౌరస్తా, హఫీజ్ పెట్, లింగంపల్లి, మియపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై గంటల కొద్ది ట్రాఫిక్ నిలిచిపోయింది.

## వృద్ధ ఖైదీల విడుదలకు ఉమ్మడి విధానం ఉండాలి



ఈ కబురు:వృద్ధ ఖైదీల విడుదలకు అన్ని రాష్ట్రాలు ఉమ్మడిగా నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం కారాగార నిబంధనలు రాష్ట్రాల వారీగా ఉన్నాయని తెలిపింది. అందువల్ల 70 ఏళ్లు దాటినవారు, నయంకాని రోగాలతో బాధపడుతూ అంత్యదశలో ఉన్న ఖైదీలను విడుదల చేసేందుకు ఏకరూప విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వృద్ధ ఖైదీల విడుదల విషయమై జాతీయ న్యాయ సేవా సంస్థ (నల్సా) దాఖలు చేసిన వ్యాజ్యంపై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.





## జాతీయ భద్రత దృష్ట్యా భారత వాహనాలపై పన్నులు: అమెరికా

ఈ కబురు:తాము భారత్ ఆటోమొబైల్, విడిభాగాలపై విధిస్తున్న పన్నులు ప్రపంచ వాణిజ్యసంస్థ నిబంధనల ప్రకారం రక్షణాత్మక వైఖరి కిందకు రావని అమెరికా తేల్చిచెప్పింది. తమ దేశ జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని మాత్రమే వాటిని విధించినట్లు పేర్కొంది. వీటిపై భారత్ ఎటువంటి ప్రతీకార సుంకాలు విధించడానికి అవకాశం లేదని వెల్లడించింది. ఈమేరకు వాషింగ్టన్ డబ్ల్యూటీవోకు సమాచారం తెలియజేసింది. ''ట్రంప్ తీసుకొన్న చర్యలు రక్షణాత్మక వైఖరి కాదు'' అని వెల్లడించింది. ఈమేరకు గురువారం ప్రపంచ వాణిజ్య సంస్థకు వెల్లడించింది.

అంతేకాదు.. డబ్ల్యూటీవో అగ్రిమెంట్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద చేపట్టాల్సిన చర్యలను భారత్ పాటించడం లేదని ఆరోపించింది. అమెరికా సెక్షన్ 232 టారిఫ్‌లను చర్చించదని ఎందుకంటే తాము వీటిని రక్షణాత్మక చర్యలుగా చూడటం లేదని వెల్లడించింది.

మరోవైపు భారత్ మాత్రం తమకు టారిఫ్‌లు విధించే హక్కు ఉందని తేల్చిచెప్పింది. దీంతోపాటు అమెరికా విధించిన అదనపు పన్నుల వల్ల దేశీయ ఆటోమొబైల్, విడిభాగాల పరిశ్రమకు హాని జరుగుతోందని పేర్కొంది. ఇక న్యూదిల్లీ కూడా కొన్ని రాయితీలపై సస్పెన్షన్ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. కానీ, అవి ఏంటో మాత్రం బహిర్గతం చేయలేదు. 2019లో కూడా అమెరికాకు చెందిన 28 ఉత్పత్తులపై భారత్ ప్రతీకార సుంకాలు విధించింది. వీటిల్లో బాదం, యాపిల్స్, కెమికల్స్ ఉన్నాయి. ట్రంప్‌నకు మద్దతుదారులుగా ఉన్న రైతులపై వీటి ప్రభావం పడేలా భారత్ చూసుకొంది.

ఇక నెల మొదట్లో భారత్ ప్రతీకార సుంకాలను ప్రతిపాదించింది. అయితే జులై 10వ తేదీన దీనిని మరోసారి రివైజ్ చేసింది. ఈసారి భారత్ స్టీల్, అల్యూమినియం దిగుమతిపై అమెరికా ప్రతిపాదించిన పన్నులను కూడా పరిగణనలోకి తీసుకొంది. అమెరికా తొలుత అల్యూమినియం, స్టీల్, డెరివేటివ్ ఆర్టికల్స్‌పై 25శాతం పన్ను విధించిన విషయం తెలిసిందే. దీనిని జూన్ 3న 50శాతానికి చేర్చింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం



ఈ కబురు:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటి బీఆర్ఎస్ వారసత్వాన్ని స్వీకరించి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానం కలుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అందోళన కలిగిస్తే, కాంగ్రెస్ సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్‌ను కూడా నాడు ట్యాప్ చేశారని, ఆయనెట్లా కేసీఆర్‌ను కాపాడుతారని ప్రశ్నించారు. కేసీఆర్ లాంటి చండాలమైన వ్యక్తిని తానెక్కడా చూడలేదన్నారు. భార్యాభర్తల బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి విన్న ఘనుడు కేసీఆర్ అని సంజయ్ దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, వందశాతం వర్తింపజేస్తే, కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత తీసుకుంటామన్నారు.

51 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను అందిస్తోందని, మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేంటని నిలదీశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని, అన్ని అంశాలపై కేంద్రం కమిటీ వేస్తున్నట్లు ప్రకటించిందని సంజయ్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార కర్తలుగా బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే ముందుండి పనిచేస్తారన్నారు.



## సుప్రీం తలుపు తట్టిన జస్టిస్ యశ్వంత్‌వర్మ

ఈ కబురు:ఢిల్లీ: అధికారిక నివాసంలో భారీగా నగదు లభించిన వివాదంలో చిక్కుకున్న జస్టిస్ యశ్వంత్ వర్మ.. తనపై త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన దర్యాప్తు నివేదికను సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. ఆయనను న్యాయమూర్తి పదవి నుంచి తొలగించేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో ఈ పిటిషన్ వేయడం గమనార్హం. ఈ కేసులో న్యాయ సూత్రాలను పాటించలేదని జస్టిస్ యశ్వంత్ వర్మ ఆరోపించారు. న్యాయమూర్తుల కమిటీ.. విచారణ ప్రారంభించే ముందు అధికారికంగా ఫిర్యాదు ఇవ్వలేదన్న అంశాన్ని ఆయన లేవనెత్తారు. తనను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా విచారించకుండానే మాజీ సీజేఐ సంజీవ్‌ఖన్నా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని విచారణ కమిటీని ఏర్పాటుచేశారన్నారు. ఆరోపణలను ఖండించడానికి, సాక్ష్యాలను విచారించడానికి తనకు ఈ త్రిసభ్య కమిటీ అవకాశం కల్పించలేదని జస్టిస్ వర్మ పేర్కొన్నారు.ఈ కమిటీ సమగ్ర దర్యాప్తు చేయడంలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. కమిటీ నివేదికను చెల్లనిదిగా పరిగణించాలని జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టును కోరారు. ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ వర్షా కాల సమావేశాల్లోనే జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోసం తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియను ఇటీవల చేపట్టారు. లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతామని ఇప్పటికే పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.




# మరోసారి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్.. ఆగస్టులో 0.25శాతం కోతకు ఛాన్స్..!

ముంబయి: ఈ ఏడాది అంచనాలకు మించి ఆనందాన్ని ఇచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .. ఆ సంతోషాన్ని మరికొంత కాలం పొడిగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులోనూ వడ్డీ రేట్ల కోత ఉండొచ్చని సమాచారం. వచ్చే నెలలో జరగనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్లు (0.25శాతం) తగ్గించే అవకాశం ఉన్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ అంచనా వేసింది.

"ప్రస్తుతం భారత్‌లో వృద్ధి అవుట్‌లుక్ మిశ్రమంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లో వినిమయ డిమాండ్ బలహీనంగా ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పటిష్ఠంగా కొనసాగుతోంది. అమెరికాకు ఎగుమతులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. కానీ, ఇతర ప్రాంతాలకు మాత్రం ఇంకా ఆశించిన స్థాయిలో ఎగుమతులు జరగట్లేదు. ఈ పరిణామాలతో పాటు ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితిని కూడా పరిగణనలోకి తీసుకుంటే.. రేట్ల కోతకు ఆగస్టు సరైన సమయమని ఆర్‌బీఐ భావించే అవకాశం ఉంది" అని ఐసీఐసీఐ తమ నివేదికలో పేర్కొంది.

**ప్రీమియం తక్కువ భరోసా ఎక్కువ**

వచ్చే నెలలో జరిగే ఎంపీసీ సమావేశంలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించి.. 5.25 శాతానికి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గత ద్రవ్య పరపతి విధాన సమీక్ష తర్వాత నుంచి ద్రవ్యోల్బణం అంచనాలను మించి తగ్గుముఖం పట్టిందని, 202526 ఆర్థిక సంవత్సరంలో ఇది 2.9 శాతం ఉండొచ్చని ఐసీఐసీఐ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 3.7శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గతంలో అంచనా వేసిన సంగతి తెలిసిందే.

ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1% తగ్గింది. ఈ రేటు ఆధారంగా బ్యాంకులు గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్ల సవరిస్తాయి. ఆర్‌బీఐ కల్పించిన ప్రయోజనాన్ని బ్యాంకులు పూర్తిగా తమ ఖాతాదార్లకు బదలాయిస్తే, సామాన్యులకు ఆయా రుణాలపై నెలవారీ కిస్తీల భారం తగ్గుతుంది. ఇప్పుడు వచ్చే నెలలోనూ రెపో రేటులో కోత ఉంటే.. ఈ రుణగ్రహీతలకు మరింత ఉపశమనం లభించనుంది.




## అందుబాటులోకి ITR-2 ఆన్‌లైన్ యుటిలిటీ

ఆదాయపు పన్ను రిటర్నులకు సంబంధించి 202526 మదింపు సంవత్సరం కోసం ఆన్‌లైన్ ఫైలింగ్‌కు వీలుగా ఐటీఆర్ 2ను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ శుక్రవారం అందుబాటులోకి తెచ్చింది. మూలధన లాభాలు కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు గడిచిన ఆర్థిక సంవత్సరానికి ఈ ఫారం ఉపయోగించి రిటర్నులు దాఖలు చేయొచ్చు. ఇఫైలింగ్ పోర్టల్‌లో ఉన్న ప్రీఫిల్‌ల్డ్ డేటా సాయంతో సులువుగా ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపుదారులు రిటర్నులు సమర్పించొచ్చని ఐటీ విభాగం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

గత నెల ఐటీఆర్ 1, ఐటీఆర్ 4 ఫైలింగ్‌కు సంబంధించిన ఆన్‌లైన్ యుటిలిటీ ఫారాలను ఐటీ విభాగం అందుబాటులోకి తెచ్చింది. రూ.50 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), ఆడిట్ అవసరం లేని వ్యాపార సంస్థలు ఈ రిటర్నులు దాఖలు చేయొచ్చు. లిస్టెడ్ ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలున్న వ్యక్తులు, సంస్థలూ ఈ ఫారాలను ఉపయోగించొచ్చు. ఇతర మూలధన లాభాలు ఉండి వ్యాపారం, వృత్తి నుంచి వచ్చే ఆదాయం లేని వారు ఐటీఆర్ 2 ఫైల్ దాఖలు చేయాల్సి ఉంటుంది. జులై 31 వరకు ఉన్న ఫైలింగ్ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.

## కంటెంట్ క్రియేటర్ల కోసం యూట్యూబ్ 'హైప్'.. ఎలా పనిచేస్తుందంటే?


యూట్యూబ్‌లో కొత్తగా ప్రవేశించిన వారు వీడియోల రీచ్ కోసం నానా తంటాలూ పడుతుంటారు. సబ్‌స్క్రైబర్లు, వ్యూయర్‌షిప్ పెంచుకునేందుకు చేయని ప్రయత్నం ఉండదు. అలాంటి వారి కోసం యూట్యూబ్ కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. తాము చేసిన వీడియోలు ఎక్కువ మందికి చేరేందుకు, ఎక్కువ వీక్షణలు పొందేందుకు 'హైప్' పేరిట కొత్త సదుపాయాన్ని భారత్‌లో అందుబాటులోకి తెచ్చింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా ఉపయోగపడుతుంది?

**ఏమిటీ ఫీచర్?**

500 నుంచి 5 లక్షల వరకు సబ్‌స్క్రైబర్లు కలిగిన క్రియేటర్ల కోసం హైప్ ఫీచర్‌ను యూట్యూబ్ తీసుకొచ్చింది. ఈ ప్రోగ్రామ్‌కు అర్హత సాధించిన ఛానల్‌లో దిగువ భాగంలో కొత్తగా హైప్ అనే బటన్ కనిపిస్తుంది. దీని మీద క్లిక్ చేస్తే కొన్ని వీడియో పాయింట్స్ యాడ్ అవుతాయి. తద్వారా ఆ వీడియో ఎక్కువ మందికి రీచ్ అవ్వడానికి ఉపయోగపడుతుంది. ఒకసారి హైప్ పొందిన వీడియో పాయింట్ల ఆధారంగా టాప్ 100 జాబితాలోకి చేరుతుంది. యూట్యూబ్‌లోని ఎక్స్‌ప్లోర్ ట్యాబ్‌లో హైప్ వీడియోల జాబితా కనిపిస్తుంది. తక్కువ సబ్‌స్క్రైబర్ల సంఖ్య కలిగిన ఛానళ్లకు లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలన్న ఉద్దేశంతో యూట్యూబ్ కొన్ని బోనస్ పాయింట్లను కేటాయిస్తుంది.

**ఎలా పనిచేస్తుంది?**

యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో చేరిన క్రియేటర్లు ఈ ఫీచర్‌కు అర్హులు. కనీసం 500 నుంచి 5 లక్షల వరకు సబ్‌స్క్రైబర్లు కలిగి ఉండాలి. అర్హత సాధించిన వారికి ఎలాంటి సెటప్ లేకుండా ఆటోమేటిక్‌గా ఛానల్ కింద హైప్ దర్శనమిస్తుంది. హైప్ పొందాలంటే ఆ వీడియో కనీసం 7 రోజుల్లోపు అప్‌లోడ్ అయ్యి ఉండాలి. వ్యూయర్స్ కూడా తాము చూసే వీడియోలకు హైప్ ఇవ్వొచ్చు. లైక్, షేర్ తరహాలో లైక్ బటన్ కిందే ఉండే ఈ 'హైప్' బటన్‌ను క్లిక్ చేయొచ్చు. ఒక వారంలో మూడు ఫ్రీ హైప్‌లు ఇవ్వొచ్చు. వ్యూయర్స్ ఇచ్చిన హైప్ బటన్ ద్వారా ఆ వీడియో లీడర్‌బోర్డులో పైకి వస్తుంది. తద్వారా యూట్యూబ్ రికమెండేషన్‌లోనూ కనిపిస్తుంది.







## 1963 నాటి ఫ్రిడ్జ్ బ్రాండ్‌ను కొనుగోలు చేసిన రిలయన్స్

రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ, ఈషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్ మార్కెట్‌పై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రముఖ కన్స్యూమర్ బ్రాండ్ కెల్వినేటర్‌ను కొనుగోలు చేసినట్టు కంపెనీ శుక్రవారం ప్రకటనలో వెల్లడించింది. ఈ కొనుగోలు విలువ ఎంతనేది కంపెనీ ఇంకా చెప్పాల్సి ఉంది. కెల్వినేటర్ కంపెనీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ సహా పలు గృహోపకరణాలను తయారు చేస్తుంది. దేశీయ మార్కెట్లో ప్రీమియం హోమ్ అప్లయన్సెస్‌కు గిరాకీ వేగంగా పెరుగుతోందని, ఇలాంటి తరుణంలో కెల్వినేటర్‌ను సొంతం చేసుకోవడం ద్వారా మార్కెట్ వాటా సొంతమవుతుందని కంపెనీ భావిస్తోంది. అంతే కాకుండా కెల్వినేటర్ బ్రాండ్‌కు ఉన్న నెట్‌వర్క్, దశాబ్దాల అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని రిలయన్స్ రిటైల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈషా అంబానీ చెప్పారు. కెల్వినేటర్ బ్రాండ్ 1963లో భారతీయ మార్కెట్లోకి అడుగుపెట్టింది. వచ్చిన తక్కువగా కాలంలోనే దేశంలోని ప్రతి ఇంటికి పరిచయం అయిన బ్రాండ్‌గా నిలిచింది. ప్రధానంగా 1970, 80లలో 'ది కూలెస్ట్ వన్' అనే ట్యాగ్‌లైన్‌తో భారత మార్కెట్లో గోద్రేజ్ లాంటి బ్రాండ్‌ను అధిగమించి ఆధిపత్యం సాధించింది. అత్యాధునిక టెక్నాలజీ వినియోగం, మన్నిక, మెరుగైన పనితీరు, నాణ్యతకు సంబంధించి కెల్వినేటర్ ఒకప్పుడు ప్రజల మన్నన అందుకుంది. ఆ తర్వాత 1990ల ఆర్థిక సంస్కరణలు, శాంసంగ్ లాంటి గ్లోబల్ దిగ్గజ బ్రాండ్ల ఎంట్రీతో తీవ్రమైన పోటీ కారణంగా కెల్వినేటర్ క్రమంగా మార్కెట్ వాటాను కోల్పోతూ వచ్చింది.

## టెస్లాకు ప్రాధాన్యత కలిగిన ఫైనాన్షియర్‌గా కోటక్ మహీంద్రా ప్రైమ్

ఇటీవలే భారత మార్కెట్లోకి అడుగు పెట్టిన గ్లోబల్ ఈవీ దిగ్గజం టెస్లాకు ప్రిఫర్డ్ ఫైనాన్సర్‌గా మారినట్టు కోటక్ గ్రూప్‌లో వాహన రుణాలిచ్చే కోటక్ మహీంద్రా ప్రైమ్ వెల్లడించింది. భవిష్యత్తులో టెస్లా ఈవీ కార్లను కొనే కస్టమర్లకు సజావుగా ఫైనాన్స్ సౌకర్యాలను అందించేందుకు, తాము మొదటి ప్రాధాన్యత సంస్థగా మారినట్టు కంపెనీ శుక్రవారం అధికారిక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా టెస్లాకు భారత్‌లో ప్రిఫర్డ్ ఫైనాన్సర్‌గా నియమించిన కంపెనీలో కోటక్ మహీంద్రా ప్రైమ్ మొదటిదని పేర్కొంది. ఈ నిర్ణయం ద్వారా టెస్లా ఈవీలను కొనేవారి కోసం తమ కంపెనీ ప్రత్యేకంగా క్యూరేటెడ్ కార్ ఫైనాన్స్ స్కీమ్స్ అందిస్తుంది. దీనివల్ల చాలా సులభంగా ఈవీ కారు కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని, టెస్లా ఇండియా పోర్టల్ లేదా మొబైల్ యాప్ నుంచి కూడా తమ ఫైనాన్స్ ఆప్షన్లను ఎంచుకోవచ్చని వెల్లడించింది. ఈ సందర్భంగా మాట్లాడిన కోటక్ మహీంద్రా ప్రైమ్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ షారుఖ్ తోడివాలా.. వాహన రుణాల విషయంలో తమ కంపెనీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటోంది. ఇప్పుడు టెస్లా సహకారంతో కస్టమర్లు మరింత విశ్వాసంతో తమ మొబిలిటీ ఫైనాన్స్ సౌకర్యాలను పొందగలుగుతారు.







భవిష్యత్తులో ఫైనాన్స్ విభాగంలో తమ ప్రయత్నాలకు ఇది మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.

## నా వ్యాపార సామ్రాజ్యంపై వారసులకు ఆసక్తి లేదు.. రూ.6,800 కోట్ల కంపెనీ అధిపతి




ప్రముఖ లగేజీ కంపెనీ వీఐపీ ఇండస్ట్రీస్ అధిపతి దిలీప్ పిరమల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. రూ.6,800 కోట్ల విలువైన కంపెనీలో ప్రమోటర్ల గ్రూప్ 32 శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

తమ సంస్థలో ఉన్న 51.73 శాతం వాటాలో 32 శాతం షేర్లను ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడిదారులు, ఇతరులకు విక్రయించేందుకు ప్రమోటర్ల గ్రూప్ సిద్ధమైందని స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వీఐపీ ఇండస్ట్రీస్ వెల్లడించింది. ఈ ఫైలింగ్ అనంతరం దిలీప్ పిరమల్ మాట్లాడుతూ.. "మాది కుటుంబ యాజమాన్యంలో ఉన్న వ్యాపారం. తర్వాతితరం దీనిని నడిపించడంలో ఆసక్తి చూపడం లేదు. ఐదు దశాబ్దాలుగా నడుస్తోన్న వ్యాపారంలో వీఐపీ మార్కెట్ లీడర్‌గా ఉంది. కానీ గత ఐదు సంవత్సరాల కాలంలో మేం మార్కెట్ వాటాను కోల్పోతున్నాం. గత ఏడాది మేం నాలుగు త్రైమాసికాల్లో నష్టాలు చవిచూశాం. నిర్వహణపరమైన సమస్యల కారణంగా మొదటిసారి మేం ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో మేం బాగా పనిచేయాల్సిన అవసరం ఉంది. నా వరకు షేర్ హోల్డర్ల ప్రయోజనాలు కాపాడటం ముఖ్యం.

కొత్త యాజమాన్య బృందాన్ని తీసుకురావడమే ఈ సంస్థ ముందుకుసాగడానికి ఉన్న ఏకైక మార్గం. ఈ సంస్థ బలమైన పునాదులతో నిర్మితమై ఉంది. త్వరలోనే వేగంగా పుంజుకుంటుంది. పెట్టుబడిదారులంతా సహనం వహించాలని కోరుతున్నాను. మేనేజ్‌మెంట్ మార్పు అంత సులభం కాదు " అని అన్నారు. అలాగే తమ కుటుంబసభ్యుల్లో ఒకరు బోర్డులో భాగంగా ఉంటారని చెప్పారు. ఆ గ్రూప్‌లో దిలీప్ పిరమల్, కెంప్ అండ్ కంపెనీ లిమిటెడ్, డీజీపీ సెక్యూరిటీస్ లిమిటెడ్, కిడ్డీ ప్లాస్ట్ లిమిటెడ్, పిరమల్ వైభుతి ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, ఆల్కన్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ భాగం. ఈ విక్రయం తర్వాత వాటా విలువ 19.73 శాతానికి పడిపోనుంది.

# నాన్న అది అర్థం చేసుకోలేక పోయారు: అనసూయ

**తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ వ్యాఖ్యాత, నటి అనసూయ భావోద్వేగానికి లోనయ్యారు. తన కుటుంబం ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో పాల్గొన్న ఆమె పర్సనల్, ప్రొఫెషనల్ జర్నీని గుర్తుచేసుకున్నారు.**



"ప్రతి ఒక్కరికీ సమస్యలుంటాయి. ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాణం. ప్రస్తుతం నేను కావాల్సిన వస్తువులు కొనుకుంటున్నా. ఎక్కడికి కావాలంటే అక్కడకు వెళ్లగలుతున్నా. పెద్ద కారు, ఇల్లు.. ఇవన్నీ టీమ్ వర్క్‌తోనే దక్కాయి. మీరు (అభిమానులు) కూడా నా టీమ్. కుటుంబ సభ్యుల మోసం వల్ల నాన్న అప్పట్లో తనకంటూ కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. హైదరాబాద్ రేస్ క్లబ్‌లో ట్రైనర్‌గా పని చేసేవారు. మాకు 12 గుర్రాలు ఉండేవి. రేస్ కారణంగా.. ఆర్థికంగా ఏ రోజు ఎలా ఉండేదో తెలియని పరిస్థితి. జీవితంలో స్థిరత్వం చాలా ముఖ్యం. నాన్న అది అర్థం చేసుకోలేకపోయారు. బాబు పుట్టలేదన్న బాధ కూడా ఉండేది. నాన్నంటే నాకు ప్రేమ. ఆయన హ్యాండ్సమ్. ఆయన అందమే నాకు వచ్చిందనుకుంటున్నా. నాన్న నుంచి క్రమశిక్షణ, అమ్మ నుంచి నిబద్ధత నేర్చుకున్నా"

"నా జీవితంలో టర్నింగ్ పాయింట్ నా పెళ్లి. తెలుగు సినిమాల్లో ఎక్కువగా బిహార్ వాళ్లు విలన్‌గా కనిపిస్తుంటారు (నవ్వుతూ). కానీ, నేను ప్రేమించి మరీ బిహార్ వ్యక్తిని పెళ్లి చేసుకున్నా. ప్రతి విషయంలోనూ ఆయన నాకు సపోర్ట్ చేస్తుంటారు. పెళ్లై, అమ్మానాన్నలకు దూరమయ్యాక వాళ్ల విలువ తెలిసింది"

"ఎంబీఏ చదువుతున్నప్పుడు ఓ విజువల్ ఎఫెక్ట్స్ కంపెనీలో హెచ్‌ఆర్‌గా ఇంటర్న్‌షిప్ చేశా. అక్కడే దర్శకులు సుకుమార్, త్రివిక్రమ్, మెహర్ రమేశ్‌లాంటి వారు పరిచయమయ్యారు. 'ఆర్య 2'లోని ఓ పాత్ర కోసం సుకుమార్ సంప్రదించారు. సినిమా రంగంపై అప్పుడున్న సందేహాలతో నటించేందుకు అంగీకరించలేదు. సినిమాల్లోకి రాకముందు ఓ ఛానల్‌లో పని చేశా. 'జబర్దస్త్' కన్నా ముందు మరికొన్ని షోస్ చేశా" అని తెలిపారు.

## మీరు ఫీల్ అవ్వకండి.. అప్పటి వరకు పెళ్లి చేసుకోను.. శ్రీలీల కామెంట్స్‌తో ఆనందంలో ఫ్యాన్స్

యంగ్ బ్యూటీ శ్రీలీల తాజాగా 'జూనియర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కిరీటి హీరోగా నటించిన ఈ చిత్రంలో జెనీలియా ప్రధాన ప్రాతల్లో నటించి మెప్పించింది. రాధా కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటుంది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పెళ్లిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది శ్రీలీల. గతంలో శ్రీలీల తనను పెళ్లి కూతుర్ని చేసినట్లు కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోగా.. అందరూ శ్రీలీల పెళ్లి చేసుకుంటుంది అనుకున్నారు.

కానీ అవి అడ్వాన్స్ బర్త్‌డే సెలబ్రేషన్స్ అంటూ రివీల్ చేసింది శ్రీలీల. ఇక దీనిపైనే తాజాగా యాంకర్ సుమ ప్రశ్నించగా.. 'అది తిథి ప్రకారం చేసుకున్న బర్త్‌డే సెలబ్రేషన్స్. ఇది తెలుగు బర్త్‌డే. మా ఇంట్లో సాంప్రదాయకంగా ఎన్నో జరిగితే అందులో కొన్ని మాత్రమే నేను షేర్ చేశాను. ఇక అవి పెట్టిన తర్వాత జనాలు అందరూ నాకు పెళ్లి అని ఫిక్స్ అయిపోయారు. నాకు పెళ్లి అప్పడే జరగదు. నాకు 23 ఏళ్లు.. 30 ఏళ్లు వచ్చే వరకు పెళ్లి చేసుకోను' అంటూ క్లారిటీ ఇచ్చింది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





## సినీనటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

హైదరాబాద్: టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ (53) కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను కొన్ని రోజుల క్రితం ఆస్పత్రిలో చేర్చారు. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారని ఆయన కుమార్తె ఇటీవల మీడియాకు చెప్పారు. వైద్య సేవలు పొందలేని దీన స్థితిలో ఉన్నామని, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరారు.

ఫిష్ వెంకట్ అసలు పేరు మంగలంపల్లి వెంకటేశ్. ముషీరాబాద్ మార్కెట్‌లో చేపల వ్యాపారంతో ఫిష్ వెంకట్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ముషీరాబాద్‌లో నివాసం ఉంటున్న వెంకట్.. నటుడు శ్రీహరి ద్వారా సినీపరిశ్రమలోకి వచ్చారు. డైరెక్టర్ వీవీ వినాయక్ ఆయన్ను నటుడిగా పరిచయం చేశారు. వెంకట్ వందకు పైగా చిత్రాల్లో హాస్యనటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీప్రియులను అలరించారు. ఆది, దిల్, బన్ని, అత్తారింటికి దారేది, డీజే టిల్లు తదితర హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## ఫొటోలు వద్దు.. దీవెనలు ముద్దు.. మీడియాకు కియారా దంపతుల విజ్ఞప్తి

నటి కియారా అడ్వాణీ , నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు తల్లిదండ్రులైన విషయం తెలిసిందే. ఈనెల 15న వారికి పండంటి ఆడబిడ్డ జన్మించింది. తాజాగా ఆ పాప విషయంలో కియారా దంపతులు మీడియాకు, అభిమానులకు ఓ విజ్ఞప్తి చేశారు. దయచేసి ఫొటోలు తీయొద్దు అంటూ ఓ నోట్ విడుదల చేశారు. "మీ అందరి ప్రేమ, శుభాకాంక్షలతో మా హృదయం ఉప్పొంగిపోతోంది. తల్లిదండ్రులుగా మేం మొదటి అడుగులు వేస్తున్నాం. ఈ సమయాన్ని పూర్తిగా ఆస్వాదించాలని కోరుకుంటున్నాం. ఈ ప్రత్యేక సమయంలో గోప్యతను పాటించాలనుకుంటున్నాం. అందుకే ఫొటోలు పంచుకోవడం లేదు. మీరు కూడా దయచేసి మా పాపను ఫొటోలు తీయొద్దు. మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆశిస్తున్నాం. మీ అందరి సపోర్ట్‌కు ధన్యవాదాలు" అని నోట్‌లో రాసుకొచ్చారు.

బాలీవుడ్‌లో పలువురు సెలబ్రిటీలు తమ పిల్లల విషయంలో 'నో ఫొటోస్' పాలసీని అనుసరిస్తున్నారు. అనుష్క శర్మ విరాట్ కోహ్లీ, దీపిక రణ్‌వీర్‌లు వారి పిల్లలను ఫొటోలు తీయొద్దని ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇక రామ్‌చరణ్ దంపతులు క్లీంకార పూర్తి ఫొటోను ఇప్పటికీ షేర్ చేయలేదు. ఇప్పుడీ జాబితాలో కియారా దంపతులు కూడా చేరారు. 2021లో విడుదలైన 'షేర్షా' సినిమాలో కలిసి నటించి ప్రేమ ప్రయాణాన్ని ప్రారంభించారు సిద్ధార్థ్, కియారా. 2023లో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకొని వీరిద్దరూ ఒక్కటయ్యారు. ప్రస్తుతం కియారా నటించిన 'వార్ 2' విడుదలకు సిద్ధంగా ఉంది. 'పరమ్ సుందరి' సినిమాతో సిద్ధార్థ్ బిజీగా ఉన్నారు.



## అలాంటి సినిమాలకు సపోర్ట్ ఉండదు.. యంగ్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పరదా'. లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా రాబోతున్న ఈ చిత్రానికి ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించారు. ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ సినిమా నుంచి తాజాగా.. థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే' అనే సాంగ్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా అనుపమ సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'లేడీ ఓరియెంటెడ్ మూవీస్ చేయాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. కథ మొత్తం మా చుట్టే తిరగాలి అని.. సినిమాలో మేమే హైలెట్ కావాలని ఏ హీరోయిన్ అనుకోకుండా ఉంటుంది.

కానీ ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటిస్తుందంటే ఎవరూ ముందుకురారు. సపోర్ట్ చేయరు. నిర్మాతలు, ఓటీటీ సంస్థలు, కొన్ని సార్లు ఆడియన్స్ కూడా సపోర్ట్ చేయరు. అది ఎంత మంది సినిమా అయినా ఏదో ఒక వెలితి వారికి కనిపిస్తుంది. ఈ సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. రిలీజ్ చేద్దాం అనే టైమ్‌కు ఏదో ఒక ఆటంకం వచ్చేది. పెద్ద సినిమాలు రిలీజ్ ఉండటం.. థియేటర్స్ దొరకపోవడం ఇలా. ఇది చిన్న సినిమా అని అందరూ భావిస్తున్నారు కానీ చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ కూడా ఉంటాయి. 'పరదా'ను అందరూ తప్పకుండా థియేటర్స్‌లో చూసి మాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా' అని తెలిపింది.

## 'సైమా' ఈవెంట్ డేట్స్ ఫిక్స్.. ఈ సారి ఎక్కడంటే?

దక్షిణాది సినిమాలు, అందులో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే అవార్డులు 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా). 12 ఎడిషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఏడాది జరగనున్న 13వ 'సైమా' వేడుక తేదీలు ఖరారయ్యాయి. సెప్టెంబరు 5, 6 తేదీల్లో జరగనున్నాయి. దుబాయ్ వేదిక కానుంది. నామినేషన్స్ జాబితాను త్వరలో విడుదల చేయనున్నారు. గత రెండు సంవత్సరాలుగా దుబాయ్‌లోనే వేడుకలు జరిగాయి. 2012లో ఈ వేడుకలు మొదలయ్యాయి. కొవిడ్ కారణంగా 2020లో ఈవెంట్ నిర్వహించలేదు. అత్యధికంగా ఐదు సార్లు దుబాయ్ వేదికైంది. 9వ ఎడిషన్ హైదరాబాద్‌లో జరిగింది.



# టీమ్‌లోకి మరో బౌలర్‌ను తీసుకోవాలి: అజింక్య రహానే



ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో భారత్ 21 తేడాతో వెనకబడి ఉంది. అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే మూడు మ్యాచ్‌లు అయిపోయాయి. మరో రెండు మిగిలి ఉన్నాయి. జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా సీనియర్ క్రికెటర్ అజింక్య రహానే జట్టు కూర్పుపై కీలక సూచన చేశాడు. టీమ్‌లోకి మరో బౌలర్‌ను తీసుకోవాలని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ , కోచ్ గౌతమ్ గంభీర్‌కు సూచించాడు.

లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా , మహ్మద్ సిరాజ్ , ఆకాశ్ దీప్ ఫ్రంట్ లైన్ సీమర్స్‌గా వ్యవహరించారు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ , నితీశ్ కుమార్‌రెడ్డి ఆల్‌రౌండర్లుగా బరిలోకి దిగారు. వీరికితోడుగా నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో మరో బౌలర్‌ను తీసుకోవాలని రహానే సూచించాడు.

'ఇంగ్లాండ్ పిచ్‌ల మీద డే 4, 5న బ్యాటింగ్ చేయడానికి కాస్త ఇబ్బందిగా ఉంటోంది. తేలిగ్గా పరుగులు చేయడానికి కుదరడం లేదు. ఇంగ్లాండ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ వేశారు. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసే అవకాశాన్ని టీమ్‌ఇండియా సద్వినియోగం చేసుకోలేకపోయింది. నాలుగో టెస్ట్‌లో టీమ్‌ఇండియా మరో బౌలర్‌ను తుదిజట్టులోకి తీసుకుని బరిలోకి దిగాలి. ఎందుకంటే 20 వికెట్లు కూల్చగలిగితే టెస్ట్ మ్యాచ్, సిరీస్‌ను సొంతం చేసుకోవచ్చు' అని రహానే తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.

విరాట్ కూడా ప్రత్యర్థి ప్లేయర్ల విషయంలో ఏమాత్రం ఉపేక్షించడు. దీటుగా సమాధానం ఇస్తూ కడిగిపారేస్తాడు. మైదానంలో విరాట్‌పై స్లెడ్జింగ్ చేసేటప్పుడు కూడా ప్రత్యర్థి జట్లు వంద సార్లు ఆలోచిస్తాయంటే అతిశయోక్తి లేదు.

**బ్యాటర్‌గానూ..**

విరాట్ కోహ్లి టెస్టులకు ఇటీవలే వీడ్కోలు చెప్పిన సంగతి తెలిసిందే. బ్యాటింగ్‌లోనూ ఎన్నో రికార్డులను తిరగరాశాడు. నాలుగో స్థానంలో వచ్చి కీలకపాత్ర పోషించాడు. 'ఫ్యాబ్ 4' బ్యాటర్లలో ఒకడైన కోహ్లి క్రీజ్‌లో ఉంటే ప్రత్యర్థులకు హడలే. అతడు జట్టులో ఉన్నప్పుడు ఓపెనర్‌గా, వన్‌డౌన్‌లో వచ్చి బ్యాటింగ్ చేసిన గిల్.. ఇప్పుడు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. సెకండ్ డౌన్‌లో వస్తూ రికార్డులను కొల్లగొట్టేస్తున్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాక బ్యాటింగ్‌లోనూ మరింత అదరగొట్టేస్తున్నాడు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఈ ఇంగ్లాండ్ పర్యటనే. తొలి సిరీస్‌లోనే (సారథిగా) అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా ఘనత సాధించాడు. తన మార్గదర్శి కోహ్లినే అధిగమించడం గమనార్హం.

**ప్లేయర్లకు మరింత ప్రోత్సాహం**

విరాట్ కోహ్లి తన నాయకత్వంలో సహచరులకు బాగా స్వేచ్ఛ ఇచ్చేవాడు. అలాగే ఎవరైనా ప్రత్యర్థి ఆటగాడు నోటికి పనిచెబితే మాత్రం అస్సలు ఉపేక్షించడు. అదే ఫార్ములాను శుభ్‌మన్ గిల్ ఫాలో అవుతున్నట్లు ఉంది. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లోనే మనం చూస్తున్నాం. లార్డ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ వేసిన నితీశ్ కుమార్ రెడ్డిని తెలుగులోనే అభినందించాడు. 'బాగుంది రా మామా' అంటూ ప్రోత్సహించాడు. బ్యాటర్‌గా ముందుండి జట్టును నడిపించిన తీరు ఎడ్జ్‌బాస్టన్‌లో కనిపించింది. తొలి టెస్టులో చేసిన పొరపాట్లను మరోసారి చేయనని 'ప్రెస్‌మీట్'లో చెప్పిన మాటలను నిజం చేసి చూపించిన తెగువ అద్భుతం. ముమ్ముందూ ఇలాగే కొనసాగుతూ 'కింగ్'ను మరిపించేలా 'ప్రిన్స్' ఎదగాలని ఆశిద్దాం.

# తొలి పోరు భారత్‌తో.. ఫైనల్ ఆసీస్‌తో..!




**దిల్లీ:** టీ20 ప్రపంచకప్ మొదటి మ్యాచ్‌లో భారత్‌తో.. ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడాలని కోరుకుంటున్నట్లు ఇటలీ కెప్టెన్ జో బర్న్స్ తెలిపాడు. ఐరోపా క్వాలిఫయర్స్‌లో సత్తాచాటిన ఇటలీ.. వచ్చే ఏడాది జరగనున్న పొట్టి కప్పునకు అర్హత సాధించింది. 23 టెస్టులు, ఆరు వన్డేల్లో ఆసీస్ తరఫున ఆడిన బర్న్స్.. ప్రస్తుతం ఇటలీకి సారథ్యం వహిస్తున్నాడు. ''ప్రపంచకప్‌నకు అర్హత సాధించామంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. ఇందుకోసం చాలా శ్రమించాం. నెలలు, సంవత్సరాలు కలలు కంటూ.. నమ్మకంతో ఆ క్షణాల కోసం సిద్ధమవుతూనే ఉన్నాం. తొలిసారిగా ప్రపంచకప్‌నకు వెళ్లే ఏ జట్టైనా ప్రత్యేకంగా ఉండాలని భావిస్తుంది. తొలి మ్యాచ్‌లో భారత్‌తో.. ఫైనల్లో ఆసీస్‌తో తలపడాలని కోరుకుంటున్నా. ప్రపంచ వేదికపై ఇటలీ పతాకాన్ని నిలబెట్టే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాం'' అని బర్న్స్ వివరించాడు.

విరాట్ కోహ్లి తన నాయకత్వంలో సహచరులకు బాగా స్వేచ్ఛ ఇచ్చేవాడు. అలాగే ఎవరైనా ప్రత్యర్థి ఆటగాడు నోటికి పనిచెబితే మాత్రం అస్సలు ఉపేక్షించడు. అదే ఫార్ములాను శుభ్‌మన్ గిల్ ఫాలో అవుతున్నట్లు ఉంది. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లోనే మనం చూస్తున్నాం. లార్డ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ వేసిన నితీశ్ కుమార్ రెడ్డిని తెలుగులోనే అభినందించాడు. 'బాగుంది రా మామా' అంటూ ప్రోత్సహించాడు. బ్యాటర్‌గా ముందుండి జట్టును నడిపించిన తీరు ఎడ్జ్‌బాస్టన్‌లో కనిపించింది. తొలి టెస్టులో చేసిన పొరపాట్లను మరోసారి చేయనని 'ప్రెస్‌మీట్'లో చెప్పిన మాటలను నిజం చేసి చూపించిన తెగువ అద్భుతం. ముమ్ముందూ ఇలాగే కొనసాగుతూ 'కింగ్'ను మరిపించేలా 'ప్రిన్స్' ఎదగాలని ఆశిద్దాం.




# ఓ వైపు వర్క్‌లోడ్.. మరోవైపు మాంచెస్టర్ టెస్ట్!

**బూమ్.. బూమ్.. బుమ్రా.. ఇంగ్లాండ్ సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ఆడితే.. రెండింట్లోనూ అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అయితే.. వర్క్‌లోడ్ నేపథ్యంలో అతడు మిగిలిన రెండు టెస్ట్‌మ్యాచుల్లో ఒకటి మాత్రమే ఆడగలడు! ఈ నేపథ్యంలో భారత జట్టు, అభిమానుల చూపంతా మాంచెస్టర్ టెస్ట్ మీదే ఉంది. బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడతాడో, లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. భారత్ ఈ సిరీస్‌లో ప్రస్తుతం వెనకబడి ఉన్న నేపథ్యంలో కీలకమైన నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అతడు కచ్చితంగా ఆడాలని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.**

తెందుల్కర్ అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య జులై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఇంగ్లాండ్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 21తో ముందంజలో ఉంది. ఈనేపథ్యంలో మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో మ్యాచ్ టీమ్‌ఇండియాకు కీలకం కానుంది. సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే భారత జట్టు కచ్చితంగా ఈ మ్యాచ్‌లో గెలవాల్సిన పరిస్థితి. అయితే మాంచెస్టర్‌లో టీమ్‌ఇండియా గత రికార్డులు ఏమంత గొప్పగా లేవు. అక్కడ టీమ్‌ఇండియా తొమ్మిది మ్యాచ్‌లు ఆడితే కనీసం ఒక్క దాంట్లోనూ గెలవలేదు. అయిదు మ్యాచ్‌లు మాత్రం డ్రాగా ముగిశాయి. భారత్ ఈ వేదికలో చివరిసారిగా 2014లో ధోనీ సారథ్యంలో ఆడింది. ఆ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 54 పరుగుల తేడాతో ఓడిపోయింది.

**ప్రస్తుత పరిస్థితుల్లో తప్పదు!**

టీమ్‌ఇండియా పేస్ దిగ్గజం జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ సిరీస్‌లో పూర్తి మ్యాచ్‌లు ఆడదని కోచ్ గౌతమ్ గంభీర్ , బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ముందుగానే ప్రకటించారు. అందులో భాగంగా బుమ్రా.. లీడ్స్, లార్డ్స్ టెస్ట్‌లో మాత్రమే ఆడాడు. టీమ్‌ఇండియా ఒకవేళ లార్డ్స్‌లో గెలిచి ఉంటే.. బుమ్రాకు మాంచెస్టర్ టెస్ట్‌లో విశ్రాంతి ఇచ్చినా పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు! కానీ ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో కచ్చితంగా బుమ్రాను ఆడించాల్సిన పరిస్థితి! ఎందుకంటే ప్రస్తుతం టీమ్‌ఇండియాలో పేస్ దళంలో బుమ్రానే సీనియర్ బౌలర్. అలాగే జీవం లేని, నిస్సారమైన పిచ్‌ల మీద కూడా వికెట్లు తీయగల సమర్థత అతడికి మాత్రమే సొంతం. ముఖ్యంగా తన విలక్షణమైన బౌలింగ్ శైలి, మెరుపు వేగంతో సంధించే బంతులతో బ్యాటర్లపై.. పైచేయి సాధించడం అతడికి వెన్నతో పెట్టిన విద్య.

**టీమ్‌ఇండియాకు చావోరేవో!**

బుమ్రా గైర్హాజరీలో బర్మింగ్‌హామ్‌లో మహ్మద్ సిరాజ్ , ఆకాశ్ దీప్‌లు ముందుండి పేస్ విభాగాన్ని నడిపించారు. ఆ మ్యాచ్‌లో సిరాజ్ 5, ఆకాశ్‌దీప్ 10 వికెట్లు కూల్చారు. అలాగే ఆ మ్యాచ్‌లో బ్యాటర్లూ రాణించారు. నిజానికి లార్డ్స్‌లోనూ టీమ్‌ఇండియా గెలవాల్సిందే! కానీ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు వెంటవెంటనే పెవిలియన్‌కు చేరడంతో స్వల్పస్కోరునూ ఛేదించలేక ఓడిపోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మాంచెస్టర్ టెస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మ్యాచ్‌లో కనక టీమ్‌ఇండియా ఓడిపోతే సిరీస్‌ను కోల్పోవాల్సి వస్తుంది. అందుకే భారత జట్టు తన పూర్తి శక్తి, సామర్థ్యాలతో బరిలోకి దిగి, చావోరేవో తేల్చుకోవాల్సిన పరిస్థితి! సిరాజ్ కూడా వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడాడు. నాలుగో మ్యాచ్‌లో ఏమేరకు ప్రభావం చూపుతాడో చెప్పలేని పరిస్థితి. అందుకే ఈ టెస్టులో బుమ్రాను కచ్చితంగా ఆడించాలనే వాదనలు వినిపిస్తున్నాయి.

**విరామం అయితే దొరికింది..**

అలాగే లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్ జులై 14న ముగిసింది. మాంచెస్టర్‌లో నాలుగో టెస్ట్ జులై 23న ప్రారంభం కానుంది. అంటే దాదాపు ఎనిమిది రోజుల విరామం దొరికింది. ఈనేపథ్యంలో బుమ్రాను మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడిస్తే బాగుంటుందని క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు కోరుకుంటున్నారు. భారత మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే సైతం జస్ప్రీత్ బుమ్రాను నాలుగో టెస్టులో ఆడించాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఒకవేళ ఆడించకుంటే భారత జట్టుకు పరాజయం తప్పదని హెచ్చరించాడు కూడా. ఈనేపథ్యంలో మాంచెస్టర్ టెస్ట్‌లో బుమ్రా ఆడుతాడో, లేదో తెలియాలంటే.. మరికొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే. టీమ్‌ఇండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా లార్డ్స్ టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 వికెట్లు కూల్చాడు. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు తీసుకోగలిగాడు. లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లోనూ బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. 83 పరుగులిచ్చి 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీసుకోలేకపోయాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా మొత్తంగా 86.4 ఓవర్లు బౌలింగ్ వేసి, 12 వికెట్లు తీసుకున్నాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో అతడు ఈ సిరీస్‌లో ఇంకా ఒక మ్యాచ్ మాత్రమే ఆడనున్నాడు!

# క్వార్టర్స్‌లో అర్జున్, ప్రజ్ఞానంద

**లాస్‌వెగాస్: ఫ్రీస్టైల్ గ్రాండ్‌స్లామ్ టూర్ చెస్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు అర్జున్ ఇరిగేశి, ప్రజ్ఞానంద క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. ప్రపంచ నం.1 మాగ్నస్ కార్ల్‌సన్ టైటిల్ రేసు నుంచి నిష్క్రమించాడు. గ్రూప్-బ్లాక్‌లో ఉన్న అర్జున్.. నాలుగో రౌండ్లో నకమురచేతిలో ఓడి.. అయిదో రౌండ్లో కరువానాతో పాయింట్ పంచుకున్నాడు.**




ఆరు, ఏడో రౌండ్లలో (శామ్యూల్, రాబ్సన్) విజయాలు అందుకుని ముందంజ వేశాడు. మొత్తంగా ఫాబియనో కరువానాతో కలిసి 4 పాయింట్లతో అర్జున్ మూడో స్థానంలో నిలిచాడు. ఈ గ్రూప్‌లో అమెరికా జీఎంలు హికరు నకమురా (6), హన్స్ నీమన్ (4.5) తొలి రెండు స్థానాల్ని దక్కించుకున్నారు. 19 ఏళ్ల ప్రజ్ఞానంద.. మరోసారి ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)ను ఓడించాడు. నాలుగో రౌండ్లో కార్ల్‌సన్‌పై నెగ్గిన అతడు.. అయిదో రౌండ్లో సింద్‌రోవ్‌తో డ్రా చేసుకున్నాడు. ఆరో రౌండ్లో అరోనియన్ చేతిలో ఓడి.. చివరిదైన ఏడో రౌండ్లో వెస్లీ సోతో గేమ్‌ను డ్రాగా ముగించాడు. దీంతో ప్రజ్ఞానంద మొత్తం 4.5 పాయింట్లతో గ్రూప్ వైట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్లు అబ్దుసతారోవ్, సందరోవ్‌తో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. కార్ల్‌సన్ (4) అయిదో స్థానానికి పరిమితమయ్యాడు. దీంతో అతడు టైటిల్ రేసుకు దూరమయ్యాడు. ఇక అత్యుత్తమంగా మూడో స్థానం కోసం అతడు ఆడనున్నాడు. క్వార్టర్స్‌లో కరువానాతో ప్రజ్ఞానంద.. అబ్దుసతారోవ్‌తో అర్జున్ తలపడనున్నారు. 16 మంది గ్రాండ్‌మాస్టర్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఈ టోర్నీలో ఆడుతున్నారు. ప్రతి గ్రూప్‌లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన ఆటగాళ్లు క్వార్టర్స్ చేరతారు.



# యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో దూకుడు తగ్గించాలి

**టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్**

ఇంగ్లాండ్‌తో లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 22 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేసిన అతడు, రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. టీమ్‌ఇండియాకు ఒక మంచి ప్రారంభం ఇవ్వడంలో విఫలమయ్యాడు. ఈనేపథ్యంలో యశస్వి జైస్వాల్ బ్యాటింగ్‌లో తన దూకుడును తగ్గించుకోవాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సూచించాడు.

ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ ఏడు బంతులు ఎదుర్కొని డకౌట్ అయి వెనుదిరిగాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అనవసరంగా పుల్ షాట్‌కు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఇలాంటి దూకుడైన షాట్ల విషయంలోనే నియంత్రణ పాటించాలని దిలీప్ వెంగ్ సర్కార్.. జైస్వాల్‌కు సలహా ఇచ్చాడు. 'యశస్వి జైస్వాల్ అద్భుతమైన ఆటగాడు. కానీ అతడు బ్యాటింగ్‌లో అనవసరమైన దూకుడు స్వభావాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో ప్రతి బంతినీ ఎంతో ఓపికగా ఆడాలి. ఏ చిన్న తప్పిదం చేసినా పెవిలియన్‌కు చేరాల్సి ఉంటుంది. టెస్ట్ క్రికెట్‌లో నిలకడ చాలా ముఖ్యం. సుదీర్ఘ ఫార్మాట్లో నేను అతడి నుంచి మరిన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు రావాలని ఆశిస్తున్నా' అని దిలీప్ వెంగ్ సర్కార్ అన్నాడు.

జైస్వాల్ ఇంగ్లాండ్ సిరీస్‌ను లీడ్స్‌లో అద్భుతమైన సెంచరీతో (101) ప్రారంభించాడు. బర్మింగ్‌హామ్ టెస్ట్‌లోనూ 87 పరుగుల స్కోర్ చేశాడు. ఇప్పటివరకు అతడు ఈ సిరీస్‌లో మూడు టెస్ట్ మ్యాచుల్లో 38.83 యావరేజ్‌తో 233 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి.

# డ్యూక్ బంతులను క్షుణ్ణంగా పరిశీలిస్తాం: తయారీదారులు



తెందుల్కర్ అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య ఇప్పటి వరకు మూడు టెస్టులు జరిగాయి. ఈ మ్యాచ్‌ల్లో డ్యూక్ బంతుల నాణ్యతపై ఇరు జట్ల ఆటగాళ్లు, మాజీలు సందేహాలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో మూడు మ్యాచుల్లోనూ ఉపయోగించిన డ్యూక్ బంతులను పరిశీలిస్తామని తయారీదారులు తెలిపారు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్టు మ్యాచ్ సందర్భంగా టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డ్యూక్ బంతుల నాణ్యత విషయంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ బంతులు చాలా త్వరగా గట్టి దనాన్ని కోల్పోతున్నాయని ఆరోపించాడు. ఇది బ్యాటర్లకు అనుకూలంగా మారుతోందని విమర్శించాడు. 'బంతి త్వరగా ఆకారం మారిపోతే బౌలర్లకు చాలా కష్టం అవుతుంది. పిచ్ కంటే కూడా వేగంగా బంతి షేప్‌ఔట్ అయితే బౌలర్లకు వికెట్లు తీయడం ఇబ్బందికరం. బంతి మెత్తబడితే పేసర్లకు ఎలాంటి సహకారం లభించదు. ఎందుకు ఇలా మారుతున్నాయో అర్థం కావడం లేదు' అని శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా డ్యూక్ బంతుల మీద దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'మేం ఎప్పుడైనా విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ బంతుల విషయంలో సమస్య వచ్చేది. సాఫ్ట్‌గా తయారై ఆకారం మారిపోవడం చూసేవాళ్లం. ఇప్పుడు డ్యూక్స్ విషయంలో ఇలా అవడం సరిగ్గా అనిపించడం లేదు. దీనిపై ఏదో ఒక పరిష్కారం కనుక్కోవాల్సిందే' అని బెన్ స్టోక్స్ అన్నాడు. డ్యూక్ బంతుల్లో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరాడు.

మొదట డ్యూక్ బంతుల తయారీ సంస్థ క్రికెటర్ల వాదనలతో విభేదించి.. కాస్త భిన్నంగా స్పందించింది. 'ఎప్పుడైనా సరే బంతి చెడిపోవాలి. ఇదేమీ రాయి కాదు. ఇలాంటి సమయంలో మ్యాచ్ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. రెండో కొత్త బంతిని 60 నుంచి 70 ఓవర్ల మధ్యే ఇచ్చేలా రూల్స్ మార్చుకోవచ్చు' అని బ్రిటిష్ క్రికెట్ బాల్స్ లిమిటెడ్ యజమాని దిలీప్ జగ్‌జోడియా అన్నాడు. కానీ ఇప్పుడు అతడి స్వరంలో కాస్త మార్పు వచ్చింది. 'మేం ఆ మూడు మ్యాచుల్లో ఉపయోగించిన బంతులను పరిశీలిస్తాం. దానిపై మా తయారీ నిపుణులతో సమీక్షిస్తాం. బంతుల తయారీకి వాడే ముడిసరుకులపై కూడా రివ్యూ నిర్వహిస్తాం. ఆపై ఏమైనా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తే.. మేం ఆ దిశగా చర్యలు తీసుకుంటాం' అని జగ్‌జోడియా అన్నారు. టెస్టు క్రికెట్‌లో బంతిని ఎంచుకునే అవకాశం ఆతిథ్య దేశానికి ఉంటుంది. భారత్ ఎస్‌జీ బంతులను ఉపయోగిస్తుంది. ఆస్ట్రేలియా కూకబుర్ర బంతులను వాడుతుంది. అలాగే ఇంగ్లాండ్ డ్యూక్స్ బాల్స్‌ను వినియోగిస్తుంది. ఈ బంతులు సీమ్ అనుకూల పరిస్థితుల్లో చక్కగా స్వింగ్ అవడానికి పెట్టింది పేరు. కానీ ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌లో మాత్రం డ్యూక్ బంతుల నాణ్యతపై పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి.